- సిరియాపై ఇజ్రాయెల్ దాడి.. 42 మంది మృతి
- ఆప్ నేత సత్యేందర్ జైన్‌పై సీబీఐ దర్యాప్తు
- మా పేరుతో వచ్చే కాల్స్‌తో జాగ్రత్త: డీవోటీ
- ఏప్రిల్ ఆఖర్లో సీయూఈటీ పీజీ ఫలితాలు
- వీధికుక్కల దాడిలో యువకుడి మృతి

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




టీసీఎస్‌లో 3.5 లక్షల ఉద్యోగులకు ఏఐ శిక్షణ › 2


శనివారం SATURDAY 30.3.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 275 ‖ వెల (Price) రూ.6.50

పంచమి

శనివారం, సూర్యోదయం: 6-12, సూర్యాస్తమయం: 6-29. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం కృష్ణ పక్షం తిథి: పంచమి రాత్రి 9-14 వరకు. నక్షత్రం: అనురాధ రాత్రి 10-03 వరకు. వర్జ్యం: రాత్రి 3-52 నుంచి తెల్లవారుజామున 5-32 వరకు. రాహుకాలం: ఉదయం 9-16 నుంచి ఉదయం 10-48 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-13 నుంచి ఉదయం 7-02 వరకు. అమృతకాలం: ఉదయం 11-01 నుంచి పగలు 12-43 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# కరువు రైతుకు బాసటగా..

## రేపు జిల్లాల పర్యటనకు కేసీఆర్





- **ఎండిన చేలు.. రైతు దిగాలు**

బోరు బావులు అడుగంటడంతో నీరందక పంట పొలాలు ఎండుతున్నాయి. పెట్టిన పెట్టుబడి సైతం వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. దిక్కుతోచని పరిస్థితుల్లో రైతులు ఎండిన పొలాల్లో పశువులను మేపుతున్నారు. జనగామ జిల్లా కేంద్రం సమీపంలోని మరిగడి గ్రామంలో ఎండిన తన పొలాన్ని చూసి ఆవేదన చెందుతున్న రైతన్న.

**రైతు కోసం.. రైతు చెంతకు**

**మాట తప్పిన కాంగ్రెస్‌పై మడమ తిప్పనిపోరు**

**31న జనగామ, సూర్యాపేట, నల్లగొండ జిల్లాలకు కేసీఆర్**

**రైతులతో ముఖాముఖి.. పంటల పరిశీలన**

హైదరాబాద్, మార్చి 29 (నమస్తే తెలంగాణ): సాగునీరు అందక పంటలు ఎండిపోయి, అకాల వర్షాలతో దెబ్బతిని అల్లాడుతున్న రైతాంగానికి ధైర్యాన్ని నూరిపోసేందుకు బీఆర్‌ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు స్వయంగా రంగంలోకి దిగుతున్నారు. ఆదివారం ఆయన నేరుగా రైతుల వద్దకు వెళ్లి, మీకు మేము అండగా ఉంటామన్న భరోసా కల్పించనున్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలు అభ్యర్థుల ఎంపిక, సభలు, సమావేశాలతో బిజీగా ఉంటే, కేసీఆర్ మాత్రం రైతులకు మనోధైర్యం కల్పించేందుకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. తమకు ఎన్నికల కన్నా రైతుల కన్నీళ్లు తుడవటమే అత్యంత ముఖ్యమని బీఆర్‌ఎస్ కార్యాచరణ › 10వ పేజీలో

### అప్పుల బాధతో కౌలురైతు ఆత్మహత్య

పంట దిగుబడి రాక రూ.6 లక్షల రుణ భారం › 10

అందని రైతు భరోసా, ఎండిన పంటతో మనస్తాపం



ధాన్యానికి రూ.500 బోనస్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ రైతుధర్నాలో మాజీమంత్రి వేముల

# 'బోనస్' పోరుబాట

- రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్
- గ్యారెంటీలను అమలు చేయాల్సిందే
- లేకపోతే ఎన్నికల్లో ఓట్లు అడగొద్దు
- మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి
- ప్రభుత్వం స్పందించాలి: రైతులు

భీమ్‌గల్, మార్చి 29: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లించి ధాన్యం కొనుగోలు చేయాలని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడగవద్దని కాంగ్రెస్ పార్టీని హెచ్చరించారు. వరికి మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ చెల్లించి ధాన్యం కొనుగోలు చేయాలనే డిమాండ్‌తో నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్‌లో శుక్రవారం నిర్వహించిన రైతు పోరుబాట కార్యక్రమంలో వేముల మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఊరూరా కొనుగోలు కేంద్రాలను › 10వ పేజీలో



### షుగర్ ముప్పును పక్కాగా గుర్తించొచ్చు!

'వన్ అవర్-ప్లాస్మా గ్లూకోజ్' పరీక్షతో నిర్ధారణ

అంతర్జాతీయ డయాబెటిస్ ఫెడరేషన్ సిఫారసు › 7



### ఎగ్జిట్ పోల్స్‌పై ఈసీ నిషేధం


జూన్ 1 సాయంత్రం 6.30 వరకు అమల్లో › 7



### స్వల్పంగా పెరగనున్న ఔషధ ధరలు

ఏప్రిల్ 1 నుంచి అమలు

800 రకాలపై ప్రభావం › 7



### ఏప్రిల్ 1 నుంచి ఈ-బీమా

పాలసీల డిజిటలైజేషన్ తప్పనిసరి చేసిన ఐఆర్‌డీఏఐ

కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి కీలక మార్పులు › 7

# ఉద్యమకారులను కొనలేరు

## నికార్సైన నాయకత్వాన్ని తయారుచేస్తాం: కేటీఆర్

- పార్టీ కష్ట సమయంలో కేకే, కడియం వెళ్తున్నరు
- బీఆర్‌ఎస్‌కు రంజిత్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి ద్రోహం
- ఇంటి దొంగను ఈశ్వరుడు కూడా గుర్తుపట్టలేడు
- హామీలు నెరవేర్చలేక రేవంత్ తప్పుడు ప్రచారం
- ఫోన్‌ట్యాపింగ్ బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
- ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటేస్తే బీజేపీకి వేసినట్టే
- చేవెళ్ల లోక్‌సభ సన్నాహక సమావేశంలో కేటీఆర్

హైదరాబాద్, మార్చి 29 (నమస్తే తెలంగాణ): నికార్సైన కొత్తతరం నాయకత్వాన్ని తయారు చేసి, పోరాట పంథాలో కదం తొక్కుదామని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు అన్నారు. కష్టకాలంలో ఉన్నప్పుడు కే కేశవరావు, కడియం శ్రీహరి పార్టీని వదిలి వెళ్తున్నారని, పోయే నాయకులు కొన్ని రాళ్లు వేసి వెళ్తారని మండిపడ్డారు. కాలమే అన్నింటికీ సమాధానం చెప్తుందని తెలిపారు. అధికారం ఎవ్వరికీ శాశ్వతం కాదని, పార్టీ క్యాడర్‌ను కాపాడుకొనే బాధ్యత తీసుకుంటామని, వారికోసం కష్టపడి పనిచేస్తామని అన్నారు. కార్యకర్తల కోసం తానే స్వయంగా వస్తానని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించుకుంటానని హామీ ఇచ్చారు. 'ఒక్కడిగా బయలుదేరి లక్షల మంది సైన్యాన్ని తయారు చేసి, ఎన్నో అవమానాలు, › 8వ పేజీలో





**బీఆర్‌ఎస్‌లోని చెత్తంతా పోయింది: పోచారం శ్రీనివాస్‌రెడ్డి**

**మా కుటుంబాన్ని సీఎం రేవంత్ విడదీస్తున్నరు: విప్లవ్‌కుమార్**


**పిరికిపందలకు ఉద్యమ పార్టీలో స్థానం లేదు: ఆర్‌ఎస్ ప్రవీణ్**

**రాజకీయ చీడపురుగు కడియం శ్రీహరి: వినయ్‌భాస్కర్** › 8

## పార్టీని వీడుతున్నది పవర్ బ్రోకర్లే: హరీశ్‌రావు

- కష్టకాలంలో వెళ్లేవాళ్లు కన్నతల్లికి ద్రోహం చేసినట్టే
- మళ్లీ కాళ్లు మొక్కినా పార్టీలోకి చేర్చుకొనేది లేదు
- ప్రతిపక్ష నాయకుడిలా ముఖ్యమంత్రి మాటలు
- రేవంత్.. కొడంగల్‌కు ఏమైనా తీసుకుపో!.. కానీ, సిద్దిపేటకు వచ్చినయి తీసుకుపోతే ఊరుకోం
- ఈ అభివృద్ధిపై బీజేపీ, కాంగ్రెస్ కండ్లల్లో నిప్పులు
- దుబ్బాక, సిద్దిపేట సన్నాహక సమావేశాల్లో హరీశ్

సిద్దిపేట, మార్చి 29 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): 'అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కొంతమంది నాయకులను కొన్నా.. తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్‌ఎస్ కార్యకర్తలు, ప్రజలను కొనలేదు. కష్టకాలంలో బీఆర్‌ఎస్‌కు ద్రోహం చేసినోళ్లు కన్నతల్లికి ద్రోహం చేసినట్టే. పోయినవాళ్లు కాళ్లు మొక్కినా మళ్లీ పార్టీలో చేర్చుకోం. మధ్యలో వచ్చినవాళ్లు, పవర్ బ్రోకర్లు మాత్రమే పోతున్నారు. కార్యకర్తలు వెళ్లటం లేదు. ఇది శిశిరకాలం. పనికిరాని ఆకులు పోతాయి. కొత్త చిగురు వస్తుంది. తెలంగాణ రాష్ట్రం ఉన్నంత వరకు బీఆర్‌ఎస్ ఉంటుంది' అని మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం మెదక్ పార్లమెంట్ పరిధిలోని సిద్దిపేట, దుబ్బాకలో పార్టీ సన్నాహక సమావేశాల్లో పాల్గొన్న ఆయన.. సిద్దిపేట, దుబ్బాకకు సాగునీరు, తాగునీరు › 8వ పేజీలో



కరీంనగర్ పట్టణంలో ఎండ తీవ్రత కారణంగా బోసిపోయిన ప్రధాన రహదారి

# సెగలు కక్కుతున్న పగలు

- రాష్ట్రవ్యాప్తంగా ఠారెత్తిస్తున్న ఎండలు
- సాధారణం కన్నా 3 డిగ్రీలు అధికం
- 40 డిగ్రీలు దాటిన గరిష్ఠ ఉష్ణోగ్రతలు
- వచ్చే 3 రోజులు వడగాలుల తీవ్రత › 12
- హైదరాబాద్ వాతావరణశాఖ హెచ్చరిక

### రికార్డుస్థాయిలో విద్యుత్తు వినియోగం

- మండే ఎండలతో పెరుగుతున్న డిమాండ్
- మే నెల రికార్డులు మార్చిలోనే బద్దలు
- హైదరాబాద్‌లోనూ అత్యధిక వాడకం › 12

## బీజేపీకి ఝలక్

- ఏకంగా 100 సీట్లలో అసమ్మతి స్వరం
- అభ్యర్థులను మార్చాలంటూ నిరసనలు
- పార్టీకి వ్యతిరేకంగా కరపత్రాల పంపిణీ
- గుజరాత్ సహా పలు రాష్ట్రాల్లో బీజేపీ తీరుపై కార్యకర్తల ఆందోళనలు › 7

## కాంగ్రెస్‌కు షాక్

- రూ. 1800 కోట్ల పన్ను నోటీసులు
- ఆదాయపు పన్ను శాఖ మరో తాఖీదు
- సీపీఐ, సీపీఎంకూ ఐటీ నోటీసులు
- బీజేపీది పన్ను ఉగ్రవాదం: కాంగ్రెస్ › 7
- దేశవ్యాప్తంగా నిరసనలకు పిలుపు

# బీఆర్‌ఎస్ ప్రజల పార్టీ



- అందుకే ఆ పార్టీకి అంత ఆదరణ
- ఉద్యమాన్ని నడిపింది కేసీఆరే
- దేశంలోనే గొప్పస్థాయికి తెలంగాణ
- అన్నిరంగాల్లో నం.1 కేసీఆర్ ఘనతే
- కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును ఎవ్వరూ చాలెంజ్ చెయ్యలేరు
- కాంగ్రెస్ ప్రమాదంలో ఉన్నదనే ఘర్‌వాపసీ: కే కేశవరావు

హైదరాబాద్, మార్చి 29 (నమస్తే తెలంగాణ): బీఆర్‌ఎస్ ప్రజల పార్టీ అని, అందుకే దానికంత ఆదరణ ఉన్నదని రాజ్యసభ సభ్యుడు కే కేశవరావు అన్నారు. కేసీఆర్‌ది దీవించబడిన కుటుంబమని, అందరినీ ఏకం చేసి తెలంగాణ ఉద్యమాన్ని నడిపించింది కేసీఆరేనని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆయన మీడియాతో › 10వ పేజీలో

## కాంగ్రెస్‌తో టచ్‌లో 30 మంది

- ఎమ్మెల్యేగా రాజీనామా చేయకపోతే దానంకు ఎంపీ టికెట్ కష్టమే
- సీఎంకూ మంత్రులకు తేడా ఉండదు.. కాంగ్రెస్‌లో ఎవరి పెత్తనం నడవదు
- మా బ్రదర్స్ మధ్య విభేదాల్లేవు.. చిట్‌చాట్‌లో మంత్రి కోమటిరెడ్డి › 12